

పింఛన్ డబ్బుతో సచివాలయ ఉద్యోగి పరార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరం 25, 26 వార్డులకు సంబంధించి సచివాలయంలో పనిచేస్తున్న ప్లానింగ్ సెక్రటరీ టార్జాన్ ఒకటవ తేదీ పింఛన్ల పంపిణీకి చెందిన డబ్బు రూ.2,30,000లు పంపిణీ చేయకుండా డబ్బుతో పరారైనట్లు సమాచారం. ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం ఆ వార్డులలో పింఛన్ల పంపిణీ జరగలేదని ప్రజల వాపోతున్నారు. బుధవారం కూడా టార్జాన్ వార్డు పరిధిలో పెన్షన్లు పంపిణీ చేయకపోవడంతో లబ్ధిదారులు ఉన్నతాధికారుల దీనిపై దృష్టి సారించి వెంటనే పింఛన్ పంపిణీ చేయాలని కోరుతున్నారు. ప్లానింగ్ సెక్రటరీ టార్జాన్ మద్యానికి బానిసై విధులు సైతం సరిగా నిర్వహించడం లేదని ఇక్కడ ప్రజలు విమర్శిస్తున్నారు. సచివాలయం సిబ్బంది ఎంత ప్రయత్నించినా అతని ఆచూకీ తెలియడం లేదని అంటున్నారు.

అంచెలంచెలుగా అనుకున్నది సాధిస్తాం

కడా పీడీ వికాస్ మరమ్మత్



ప్రజాశక్తి- కుప్పం టౌన్: అంచెలంచెలుగా అనుకున్నది సాధిస్తామని, స్వర్ణ కుప్పమే లక్ష్యంగా పనిచేస్తామని కడా పీడీ వికాస్ మరమ్మత్ తెలిపారు. బుధవారం ఆయన కడా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలలుగంటున్న స్వర్ణ కుప్పంను సాధించడానికి ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా పేదల సొంతింటి కలను నిజం చేయడానికి నియోజకవర్గంలో సుమారు 11వేల ఇళ్లను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. నీటి సమస్యలను పరిష్కరించరించేందుకు ఇప్పటివరకు సుమారు రూ.4 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, 2026 డిసెంబర్ లోపు నియోజకవర్గ వ్యాప్తంగా సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు రూ.10కోట్లు కేటాయిస్తున్నామని, ఎస్సీ హాస్టళ్లలో రూ.3 కోట్లతో మరమ్మతు పనులు చేపడుతామన్నారు. కుప్పం పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దటానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఇందుకోసం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని, పట్టణంలో నూతనంగా 2 పార్కులు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. జూన్ నెల నుండి పట్టణంలో ఎలక్ట్రిసిటీ, బ్యూటిఫికేషన్ పనులు చేపడుతామన్నారు. పట్టణంలో ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతామన్నారు. 2 నెలల్లో రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. నిరుద్యోగ నిర్మూలనలో భాగంగా జాబ్ మేళా నిర్వహించి 345 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. మదర్ డైరీ, అలీప్ సంస్థల్లో సుమారు 12 వేల ఉద్యోగాలు వస్తాయన్నారు. 5ఏళ్లలో సుమారు 30వేల మందికి ఉపాధి కల్పించాలని కార్యాచరణ రూపొందించామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై సిఎం చంద్రబాబు తరచూ సమీక్షిస్తున్నారని, రెండు రోజులు నిర్వహించిన సదరం క్యాంపులో రికార్డు స్థాయిలో 5,175 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఇప్పటివరకు 7ప్రాజెక్టులను కుప్పం నియోజకవర్గానికి తీసుకువచ్చామని, ఇదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ముందుకు వెళుతూ స్వర్గకుప్పం సాధించి తీరుతామన్నారు.

12వ పిఆర్‌సి ఏర్పాటు చేయాలి

30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి
జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎన్.మణిగండన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 12 పిఆర్‌సి ఏర్పాటు చేయాలని, మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకి కారుణ్య నియమకాలు చేపట్టాలని జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎన్ మణిగండన్ డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మణిగండన్ మాట్లాడుతూ కరోనా సమయంలో మరణించిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు ఇవ్వనందున ఆ కుటుంబాల రోడ్డున పడ్డాయని ఖాళీలు లేవనే పేరుతో కాలయాపన చేయడం సరికాదని, వెంటనే కలెక్టర్ పూల్ ద్వారా వారికి కారుణ్య నియామకాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12వ వేతన సవరణ కాలం ఇప్పటికే 21 నెలలు గడిచిపోయిన కనీసం కమిషన్‌ను కూడా ఏర్పాటు చేయలేదని వెంటనే కమిషన్‌ను ఏర్పాటు చేసి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని లక్షలాది ఉద్యోగుల ఉపాధ్యాయుల ఆకాంక్ష అని, కాని పాలకవర్గాలు ఆదిశగా అడుగులు వేయడం లేదన్నారు. కనీసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నం 57ను అమలు చేయలేదని వెంటనే 2003 డీఎస్సీ వారిని పాతపెన్షన్ విధానం లోనికి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర నేతలు గంటా మోహన్, జీవీ రమణ మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయనందున ఉపాధ్యాయులకు డిప్యూటీ డీఈఓ, డైట్ ప్రిన్సిపాల్, డీఈవో పోస్టులు అందని ద్రాక్షలా మిగిలిపోయాయని వెంటనే జీవో నం 73,74 ,75 అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు మీడియంను కనీసం సమాంతర మీడియంగానైనా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన 3 పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సరెండర్ లీవ్ బకాయిలను, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను, డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత పోరాటాల సందర్భంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుతూ నిరసన అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.మునీర్ రెహమాన్, ఛైర్మన్ బి.రామమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్ఆర్.మదన్మోహన్‌రెడ్డి, జి.ముక్తార్ అహమ్మద్, ఎ.మునాఫ్, ఎం.సోమశేఖర్ నాయుడు, బి.మోహన్ యాదవ్, ఎం.కిరణ్ కుమార్, లక్ష్మీపతి రెడ్డి, జ్యోతిరామ్, సుధాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రెడ్డప్ప నాయుడు, మునెప్ప మొదలి, రెహనా బేగం, యువరాజ్, ఎస్పీ బాషా, ప్రసన్న కుమార్, పార్థసారథి, హేమచంద్ర రెడ్డి పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

13 నెలల బకాయి వేతనాలు ఇవ్వాలి

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద నిరసన

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, 13 నెలలకు బకాయి వేతనాల చెల్లించాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, భారతి మాట్లాడుతూ జిల్లాలో 350మంది ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో పోరాటం చేసిన సందర్భంగా కొన్ని రోజులు వేతనాలు ఇవ్వడం జరిగిందని, అయితే 13 నెలలగా బకాయి ఉన్న వేతనాలు ఇవ్వకపోవడం వలన పండగపూట కూడా పస్తులు ఉన్న పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పినప్పటికీ ఆ సంస్థలో కీలకంగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ఉద్యోగ భద్రత కల్పించి, క్యాటగిరిల వారీగా ప్రమోషన్ ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, సమావేశాలకు పిలిచేటప్పుడు టీఏడీఏలు ఇవ్వాలని, తదితర సమస్యలపై దశలవారీ పోరాటాలు చేస్తామని తెలిపారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే ఈనెల 15 తర్వాత ఎప్పుడైనా సమ్మెల్లోకి వెళతామని అధికారులకు సమ్మె లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు.

జీతాలపై ప్రభుత్వానికి నివేదిస్తా: డిఆర్ఓ

కలెక్టరేట్ వద్ద నిరసన అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి తమ సమస్యలు పరిష్కారం కోసం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ సానుకూలంగా స్పందించి బకాయి వేతనాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగలు నాయకులు హనుమంతు, ఓబులేసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


డిఆర్ఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రీ సర్వే అర్జీల పరిష్కారంలో ఇంత నిర్లక్ష్యమా..

రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

ప్రజాశక్తి- యాదమరి: గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కరిస్తే జిల్లాలో నిర్వహించే గ్రీవెన్స్‌కు మండలం నుంచి ప్రజలు ఎందుకు అధిక సంఖ్యలో వస్తారని రెవెన్యూ సిబ్బందిపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం యాదమరి తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రీ సర్వే అర్జీలు పరిష్కారంలో ఇంత నిర్లక్ష్యమా.. ఇలాగైతే కుదరదు చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ శాఖ కీలకమైందని ప్రజలు ఎంతో నమ్మకంతో పరిష్కార నిమిత్తం వచ్చే బాధితులకు సమస్యను బట్టి అప్పటికప్పుడే పరిష్కరించే అంశాలపై చొరవ చూపాలని వివాదాలకు సంబంధించి ఇరు పార్టీలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు, వెబ్ లాండ్, మోటేషన్స్, సమస్యల నిమిత్తం అందే దరఖాస్తులను ఆధారంగా క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పరిష్కరించాలన్నారు. రీ సర్వేలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో ఎందుకింత నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని విలేజ్ సర్వేర్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సర్వే పెండింగ్ అర్జీలను పది రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతిస్తూ సత్వరం అర్జీదారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా సంబంధిత వీఆర్ఓలతో రెవెన్యూ సమస్యలపై అందిన అర్జీలను ఎంతవరకు పరిష్కరించారు.. ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి.. అవి ఎప్పట్లోగా పరిష్కరిస్తారని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాలు వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్స్ విధిగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం లేని వరిస్తే విలేజ్ సర్వేయర్స్ వీఆర్వోలకు బదిలీలు తప్పవని హెచ్చరించారు. ఈసర్వే సమస్యల పరిష్కరించడంలో కాలయాపన చేస్తున్నారని ఇలాగైతే కుదరదని ప్రతిరోజు ఏం పని చేస్తున్నారని మీ టూర్ డైరీ నమోదు వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక లో అందే సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో వీఆర్వోలతో పరిశీలించి పరిష్కారంకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తహశీల్దార్‌ను ఆదేశించారు. సమావేశంలో తహశీల్దార్ పార్థసారధి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మండల సర్వేయర్ వంశీధర్, వీఆర్వోలు విలేజ్ సర్వేయర్స్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలస్యం చేస్తే మరొకరికి పనులు అప్పగిస్తాం: కలెక్టర్

దుమ్ముతో ఇండ్లలో ఉండలేకపోతున్నాం సారు..
కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు


రోడ్డు పనుల గురించి కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- యాదమరి: అంతర్రాష్ట్ర రహదారి నిర్మాణం మార్చి నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించిన ఇప్పటివరకు పూర్తి చేయకపోవడంతో కాంట్రాక్టర్‌పై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చిత్తూరు- గుడియాత్తు అంతర్రాష్ట్ర రహదారిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు చేయడంలో ఆలస్యం చేస్తే రోడ్డు పనులు మరొకరికి అప్పగిస్తామని కలెక్టర్ కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు.

చిత్తూరు -గుడియాత్తం అంతర్ రాష్ట్ర రహదారిలో జోడిచింతల వద్ద నుండి తమిళనాడు సరిహద్దు కనికాపురం వరకు రహదారి పూర్తిగా గుంతలమయమైందని గ్రామీణ ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కలెక్టర్ ఉపాధి హామీ నిధుల నుంచి రూ.5.90 కోట్లుతో రహదారి పనులను గత ఏడాది డిసెంబర్ 14న ప్రారంభించారు. రహదారి పనులను ఇప్పటికే రెండు పర్యాయాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ మార్చి 30 కల్లా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఆయన రహదారి పనులు ఎలా జరుగుతున్నాయి, ఇంకా ఎందుకు పూర్తి చేయలేదన్న విషయంపై తనిఖీలు నిర్వహించారు. ఇప్పటివరకు సగభాగం కూడా పూర్తి కాకపోవడంతో కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే పనులు పూర్తి చేయకపోతే మరొకరికి అప్పగించాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో కాంట్రాక్టర్ బిల్లులు రావడం లేదని తెలపడంతో ఆగ్రహానికి గురైన కలెక్టర్ పనులు చేసి మీ బిల్లులు మీరు తీసుకోవాలని డబ్బులు ఇవ్వలేదని పనులు ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతర్రాష్ట్ర రోడ్డు పనులు తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు సరిహద్దులో ఉన్న కనికాపురం గ్రామస్తులు 'సార్ రహదారి అంతా మట్టిరోడ్డు కావడంతో వాహనాలు రాకపోకతో ఇక్కడ నివసించే లేకపోతున్నాం సార్.. ఇళ్లన్నీ దుమ్ముతో నిండిపోతున్నాయి, రోడ్డు పనులు చేస్తున్న వారికి చెప్పిన పట్టించుకోవడం లేదు సార్' అని వాపోయారు. బుధవారం రహదారిలో నీళ్లు కూడా పోశారు కదా అని కలెక్టర్ అడగంతో సార్ మీరు వస్తున్నారని తెలిసి పోశారు సార్, ఇన్ని రోజులు నీరు కూడా పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నిత్యం మట్టి రోడ్డుపై నీళ్లు పోయాలని లేకపోతే ఫిర్యాదులు వస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్అండ్‌బి ఏఈ ఆదికేశవులు, తహశీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో వేణు, ఏపీఓ సంధ్యారాణి, పంచాయతీరాజ్ జై వెంకటేశు, పిఓపిఆర్‌డి సుకుమార్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పోలీస్ మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని ఎస్ఆర్.పురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఏప్రిల్ 1వ తేదీ అనారోగ్యంతో మరణించి కానిస్టేబుల్ ఆనందబాబు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామమైన జిడి.నెల్లూరు మండలం, కడపగుంట గ్రామంలో నిర్వహించారు. మృతుడి సతీమణి ఎం.మాధవికి చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు పోలీస్ శాఖ తరపున ఫ్లాగ్ ఫండ్ రూపంలో రూ.25వేలు, విడో ఫండ్ రూ.50వేలు, అంత్యక్రియల ఫండ్ రూ.25వేలు మొత్తంగా రూ.లక్ష చిత్తూరు జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, అసోసియేషన్ సభ్యులు అందజేశారు. చిత్తూరు పోలీస్‌శాఖ పోలీసు కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. పోలీసు సిబ్బందికి ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, వారి కుటుంబ సభ్యులకు తగిన విధంగా సహాయాన్ని అందించడానికి పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. పోలీస్ కుటుంబాల సంక్షేమం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యం కలిగిందని, అవసరమైనపుడు శాఖ పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్



ప్రజాశక్తి- కార్వేటినగరం: మండలం కేంద్రంలో సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావేదిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. వెంటనే అందిన అర్జీల్లోని పరిష్కరించాలని మండలశాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. లబ్ధిదారులు ఎవరు అధికారులకు లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, వీరు ఇచ్చిన అర్జీలను అధికారులు 15 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రజావేదిక కార్యక్రమంలో ఎక్కువగా రెవెన్యూ, విద్యుత్, పింఛన్లపై వినతులు వచ్చాయన్నారు. అంతకుముందు తహశీల్దార్ నాగరాజు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో టీ.చంద్రమౌళి, ఉపాధి ఏపీవో కిరణ్ కుమార్, నాగరత్నమ్మ, పశువైద్యాధికారి హరికుమార్, విద్యుత్ ఏడీఈ చంద్రబాబు, ఏఈ రామ్మూర్తి, టిడిపి నాయకులు చెంగల్రాయల్ యాదవ్, జనార్ధన్‌రాజు, రవి యాదవ్, వాసుదేవరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యను పరిష్కరించేలా పని చేస్తా..

ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి- యాదమరి: పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందనను లభించింది. బుధవారం చిత్తూరులోని లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించి గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా విని, సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా ఆలకించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించగా, మరికొన్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించి, తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మొత్తం 200లకు పైగా విన్నతులు అందగా ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, యువత ఉద్యోగ అవకాశాలు, శ్మశాన స్థలానికి దారి తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. యాదమరి, పూతలపట్టు, బంగారుపాళ్యం, తవణంపల్లె, ఐరాల మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, మురార్జీ యాదవ్, గాలి దిలీప్ కుమార్, గిరిధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ఉపాధి పనుల్లో పురోగతి సాధించాలి

ఫారం ఫాండ్‌పై రైతులకు అవగాహన పెంచండి: కలెక్టర్


ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్, యాదమరి: ఉపాధి హామీ చట్టం కింద మంజూరు అయిన పనుల పురోగతిలో ఏపీడీలు, ఏపీఓలు పూర్తిస్థాయిలో నిమగ్నమై పనిచేయాలని, భూగర్భ జలాల సంరక్షణకు చేపడుతున్న ఫారం ఫాండ్ నిర్మాణంపై రైతులకు అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద మంజూరైన పనుల పురోగతిపై ఏపీఓలు, ఏపీడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ప్రధానంగా భూగర్భ జలాల పెంపుకు చేపట్టిన ఫారం ఫాండ్ నిర్మాణంపై ఎక్కువ శ్రద్ధపెట్టాలన్నారు. రైతులకు వీటి నిర్మాణంపై అవగాహన పెంచాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మోడల్ ఫారంపాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. తద్వారా రైతులకు పూర్తిగా అవగాహన కల్పించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. ఫారం ఫాండనిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని మేడ్స్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఉపయోగపడేలా ఫారం ఫాండ్‌లోను పెద్దఎత్తున నిర్మాణాలు జరగాలన్నారు తద్వారా భూగర్భ జలాల పెంపుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు గ్రామసభల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అందుకు అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ రవికుమార్, ఏపీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

అటిజంపై అవగాహన పెంచుకోవాలి



బైరెడ్డిపల్లిలో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పిల్లల్లో అటిజంపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని, చిన్న వయస్సులోనే లక్షణాలను గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తల్లి రజని చెప్పారు. బుధవారం ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం పురస్కరించుకొని చిత్తూరు భవిత కేంద్రంలో రీడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు చిన్నతనం నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న పిల్లలకు క్రీడాపరికరాలను పంపిణీ చేశారు. భవిత కేంద్రానికి వాటర్ క్యాన్, ఇతర పరికరాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, రీడ్స్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ స్టీఫెన్, ఆర్గనైజేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిత్తూరులో..

సోమల: ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన సోమల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఓ కేశవరెడ్డి మాట్లాడుతూ స్పీచ్ థెరపీ ద్వారా వ్యాధి నయం చేయవచ్చునని, మానసిక ఎదుగుదల లేకపోవడం, ప్రతి 68 మంది పిల్లల్లో ఒక్కరికి మాత్రమే ఈ వ్యాధి రావచ్చునని ప్రత్యేకమైన థెరపీ ద్వారా వీరి వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చునని తెలిపారు. ఎంఈఆర్టీ రవీంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: స్థానిక ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో ఐఈఆర్‌పి నిర్మల ఆధ్వర్యంలో ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు చైతన్య, సరిత, చంద్రప్రకాష్, ప్రవీణ పాల్గొన్నారు.

తవణంపల్లి: స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలోని భవిత కేంద్రంలో అటిజమ్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేవరాజుల రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు అటిజమ్ చాలా తక్కువగా ఉండేదని ప్రస్తుతం రోజురోజుకీ పెరిగిపోతున్నదని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 42 మందిలో ఒకరికి ఈ అటిజం వస్తున్నది అని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఉపాధ్యాయులు సహిత, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: అటిజంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఐఈ కోఆర్డినేటర్ జయప్రకాశ్ నాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో అటిజంపై అవగాహన సదస్సు ఐఈఆర్‌పిఎస్ హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించారు. భవిత పాఠశాలలో కమ్యూనికేషన్, సోషల్ స్కిల్‌పై అవగాహన పెంచాలన్నారు. ఐఈఆర్‌పిఎస్ మీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: మండలంలోని పాఠశాలల్లో బుధవారం ఎంఈఓలు డి.శ్రీనివాసులు, ఎస్.ఇందిర ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం పురస్కరించుకొని


బంగారుపాళ్యంలో

విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటిజం ఉన్న పిల్లలు ఆలస్యంగా మాట్లాడడం, మాట్లాడుతున్న విషయాలు పదేపదే మాట్లాడడం, మాట్లాడేటప్పుడు స్పష్టత లేకపోవడం, ఇబ్బందులు పడుతూ మాట్లాడడం చేస్తారని అన్నారు. అలాంటి పిల్లలకు విద్య సామాజిక అంశాలపై వివరంగా తెలియజెప్పి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు.వైద్యులు హేమలత, లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.


తవణంపల్లిలో..

ఆగని ఏనుగుల దాడులు

- ట్రాకర్లను పరుగెత్తిస్తున్న గజరాజులు
- పొలాల వద్ద బిక్కుబిక్కుమంటున్న రైతులు
- పరిష్కార మార్గం చూపాలని రైతుసంఘం వినతి


ఫైల్ ఫోటో

ప్రజాశక్తి-పలమనేరు: చిత్తూరు జిల్లాలో సుమారు 3 లక్షలకు పైగా రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా కాలంగా ఏనుగులు కర్నాటక నుంచి గుంపులగుంపులుగా వచ్చి జిల్లా అటవీ ప్రాంతాలైన కుప్పం, రామకుప్పం, పలమనేరు, బంగారు పాళ్యం, పులిచెర్ల , సోమల, ఐరాల, తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ పొలాలను ధ్వంసం చేస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏనుగుల దాడుల నివారణకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపలేదు. వీటి దాడులను అరికట్టేందుకు ప్రయత్నిస్తున్న ట్రాకర్లను సైతం ఇవి పరిగెత్తుస్తున్నాయి. దీంతో పంట పొలాల వద్ద రైతులు రాత్రి వేళల్లో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

ఆగని ఏనుగుల దాడులు

కుప్పం, రామకుప్పం, పలమనేరు, బంగారుపాళ్యం, పులిచెర్ల , సోమల, ఐరాల, తదితర ప్రాంతాల అడవుల పరిధిలో సుమారు 120 ఏనుగులు ఉన్నాయని అధికారుల అంచనా. అందులో కొన్ని ఏనుగులు అనేక కారణాలతో మరణించగా, ఇంకా వందకు పైగా సంచరిస్తున్నాయి. ఇవి అడవిలో ఉంటూ సమీప పంట పొలాలపై నిత్యం పంటపొలాలను ధ్వంసం చేయడమే కాకుండా పొలాల వద్ద ఇళ్లను, పశువుల షెడ్లు, పట్టుపురుగుల షెడ్లను ధ్వంసం చేస్తున్నాయి. గ్రామాల్లో పాడి పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలను చంపేస్తున్నాయని రైతులు వాపోతు న్నారు. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తున్న అటవీశాఖ అధికారులతో పాటు రైతులపై తిరగబడి దాడిచేసి ఇప్పటికే ఎంతో మందిని పొట్టన పెట్టుకున్నాయని తెలిపారు. మరి కొందరు బలమైన గాయాలతో ఇప్పటికీ కోలుకోలేని స్థితిలో మంచానికే పరిమితమై కొట్టుమిట్టాడు తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు పలమనేరు, కుప్పం, రామకుప్పం, పులిచెర్ల, తదితర ప్రాంతాల్లో తరచూ చోటుచేసుకుంటూ వున్నాయి.

పొలాల వద్ద బిక్కుబిక్కుమంటున్న రైతులు

పంటలను కాపాడుకునేందుకు రైతులు తమ పొలాల వద్ద నిత్యం రాత్రి వేళల్లో కంటి మీద కునుకు లేకుండా వారి ప్రాణాలను సైతం అరచేతుల్లో పెట్టుకుని కంటి మీద కునుకు లేకుండా గడుపుతూ పొలాల వద్ద అగ్గి మంటలు వెలిగిస్తూ, టపాసులు పేలుస్తూ కాపలా కాస్తున్నా ఏదో ఒక వైపున ఏనుగులు వచ్చి పంటలను ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. ఏనుగుల భయానికి కొంత మంది రైతులు పొలాల వద్దకు వెళ్లలేక భయభ్రాంతులకు గురవుతున్నామని వాపోతు న్నారు. తమకు వ్యవసాయమే కుటుంబ జీవనాధారమని పంట పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పు చేసి పండిస్తున్న పంటలకు పగటిపూట వేల సంఖ్యలో కోతుల బెడద, రాత్రిపూట నిత్యం గుంపుల గుంపులుగా వస్తున్న ఏనుగులు, అడవి పందుల బెడదతో పంటలు పూర్తిగా చేతికి అందక నష్టపోతున్నామని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. బ్యాంకు అప్పులు ఎలా కట్టాలో తెలియక ఆందోళన చెందుతున్నామని మరి కొంత మంది రైతులు వాపోతున్నారు. అప్పులు కట్టలేక మనో వేదనతో ఆత్మ హత్యలకు పాల్పడిన సంఘటనలు వున్నాయని వాపో తున్నారు. వీటి బెడద భరించలేక కొన్ని ప్రాంతాల్లో పొలాలను బీడుగా వదిలేస్తున్నామని మరి కొందరు పేర్కొంటున్నారు.

చాలీచాలని నష్టపరిహారం

ప్రస్తుత పంట పెట్టుబడులు భారీగా పెరిగాయని ఈ నేపథ్యంలో ఏనుగుల వల్ల కలిగే పంట నష్ట పరిహారంగా ప్రభుత్వం చెల్లిస్తున్న నష్టపరిహారం సరిపోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. పంట నష్టం వంద శాతం వున్నా పరిహారం పది శాతం కూడా అందడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు పంటలకు మాత్రమే నష్ట పరిహారం ఇస్తున్నారని, ఇళ్లు, పశువుల షెడ్లు, వ్యవసాయ బోరు మోటార్లు, పైపులు, ఇతర మరికొన్ని వాటిని నష్టపరిస్తే ఏమీ ఇవ్వమని అటవీ శాఖాధికారులు పేర్కొంటున్నారని రైతులు అంటున్నారు.

పరిష్కారం మార్గం చూపాలి

గతంలో పలమనేరు అటవీ సమీప ప్రాంతాల్లో పంట పొలాలపై ఏనుగులు రాకుండా కొన్నిచోట్ల కందకాలతో పాటు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల కొండలు, గుట్టలు, బండరాళ్లు ఉన్న ప్రాంతాల్లో వదిలి వేశారు. అధిక వర్షాలకు పూడిపోయిన కంద కాలను మళ్లీ పునరుద్ధ రించలేదు. గత ప్రభుత్వం పలమనేరు సమీపంలోని ఇంద్రానగర్ నుండి గబ్బిళ్లకోటూరు వరకు కర్ణాటక న్యూ మోడల్ తో హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ లను కొంత దూరం వేసి అక్కడికే ఆపేశారు. ఇంకా ఇంద్రానగర్ నుండి దొమ్మర పాపమ్మ గుడికి అవతల ఉన్న చెత్త పెంట గ్రామం వరకు సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేయాలి. శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలి.

రక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లాలో ఏనుగుల దాడుల నుండి పంటలతో పాటు రైతులకు పూర్తి రక్షణ కల్పించి గజ దాడులను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఈ మేరకు రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి రైతు సంఘం వినతిపత్రం అందించాం. జిల్లాలో ఏనుగుల దాడుల నుండి పంటలకు, రైతులకు పూర్తి రక్షణ కల్పించి గజ దాడుల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరికి ఏపీ రైతు సంఘం జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించాం..వీటిపై ప్రభుత్వం స్పందించి రైతుల పంటకు, రైతులకు రక్షణ కల్పించాలి.

- ఉమాపతి నాయుడు, రైతు సంఘం నాయకుడు.

క్రైం న్యూస్

తమిళనాడు బియ్యం పట్టివేత
ముగ్గురు వ్యక్తుల అరెస్ట్


పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనం, తమిళనాడు రేషన్ బియ్యం

ప్రజాశక్తి -శాంతిపురం : తమిళనాడు నుండి కర్ణాటకకు అక్రమంగా బియ్యంను తరలిస్తున్న వాహనాన్ని, ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసు కున్నట్లు కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, రాళబుదుగూరు ఎస్ఐ నరేష్ తెలిపారు. వారి కథనం మేరకు.. బుధవా రం ఉదయం ఏపీ 39 యుజె0531 నెంబర్ కలిగిన మినీ లారీలో రూ. 90,270 రూపాయలు విలువగల మూడువేల తొమ్మిది కేజీల బియ్యంతో అక్రమంగా వెళుతున్న వాహనాన్ని కర్ణాటక సరిహద్దుల్లో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బియ్యం తరలిస్తున్న శాంతిపురం మండలం నడింపల్లి గ్రామానికి చెందిన టీ వెంకటేష్ కుమారుడు టీపీ తులసి రామ్, వి కోట మండలం పట్రపల్లి గ్రామానికి చెందిన ఎస్ దామోదర కుమారుడు డి కుశాల్ కుమార్, గుడిపల్లి మండలం యామగాని పల్లి గ్రామానికి చెందిన వి వెంకటేష్ కుమారుడు వి నాగేంద్రను అదుపులోకి తీసు కున్నట్టు వారు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్టు ఎస్ఐ నరేష్ తెలిపారు.

యువతి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -వికోట : ఓ యువతి చెట్టుకు ఉరివేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని పచ్చార్లపల్లి పంచాయతీ సమీప పంట పొలాల్లో మామిడి చెట్టుకు వేలాడుతూ యువతి మృతదేహం కనిపించింది. మృతురాలు కొమ్మర మడుగుకు చెందిన రమేష్ కుమార్తె పల్లవి (17) గా గుర్తించారు. బుధవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానిక గ్రామస్తులకు చెట్టుకు వేలాడుతూ యువతి మృతదేహం కనిపించింది. పంట పొలాలకు సమీపంలో మృతదేహం ఉండటంతో స్థానికులు పలు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. అమ్మమ్మ వాళ్ల ఇంట్లో ఉంటున్న యువతిని సెల్‌ఫోను విషయమై మందలించడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి నట్లు కుటుంబ సభ్యులు అంటున్నారు. సమాచారం అందుకున్న సిఐ సోమశేఖర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని యువతి మృతిపై విచారణ చేపట్టారు. అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నోటి శుభ్రతతోనే మనిషి ఆరోగ్యం
డాక్టర్ స్వాతి


నోటి శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ స్వాతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: నోటి శుభ్రతతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటా రని డాక్టర్ స్వాతి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనంజయ రాజు ఆధ్వర్యంలో నోటి ఆరోగ్య దినోత్సవం బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మనిషికి నోటిలోని నాలుక, పళ్లు సంరక్షించుకోవాలని వాటి ఆరోగ్యంతోనే మనిషి ఆరోగ్యంగా ఎదుగుతారని వీటిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనిషికి ఉంటుం దన్నారు. ప్రతి రోజూ ఉదయం రాత్రి పళ్లను శుభ్రం చేసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది నిజాముద్దీన్, ఉపాధ్యాయులు రామకృష్ణ, నవీన్, వనజ కుమారి, ఉష పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎస్ఐ వెంటసుబ్బయ్య

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని చవట కుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో వెదురు కుప్పం ఎస్ఐ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ వేసవికాలం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎవరూ వడదెబ్బకు గురి కాకూడదనే ఉద్దేశంతో చవటగుంటలో చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్నాథంకు ఘన సత్కారం


జగన్నాథంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మురళిమోహన్

ప్రజాశక్తి- ఐరాల: ఐరాల మండలం పొలకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు జగన్నాథంను ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఘనంగా సత్కరించారు. జగన్నాథం ఉద్యోగ విరమణ ఉత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు శాంత కుమారి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఎంఈఓ రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, పాకాల ఎంఈఓ బాబ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ మోహన్, ముఖ్య అతిథులు మాట్లాడుతూ 35 సంవత్సరాలు తెలుగు పండితులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, ఇప్పుడు ఉద్యోగ విరమణ పొందుతున్న జగన్నాథంకు శుభాకాంక్షలు తెలిపి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈఓలు, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిధర్ బాబు, సీనియర్ నాయకులు హరిబాబు నాయుడు, ఉప సర్పంచ్ బత్తల సురేందర్ నాయుడు, ఎక్స్ ఎంఈఓ గంగయ్య, స్పందన ఫౌండేషన్ శ్యామల, స్కూల్ కమిటీ ఛైర్మన్ సుజాత శ్రీనివాసులు నాయుడు, యుటిఎఫ్ నాయకులు సోమశేఖర్ నాయుడు, ఏకాంబరం నాయుడు, దేవరాజులు, నాయుడు, రిటైర్డ్ టీచర్ సదాశివం , ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

వర్ధంతి వేడుకలలో సేవా కార్యక్రమాలు


విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న దాతలుల

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : టిడిపి కుప్పం పట్టణ ట్రెజరర్ గిరిధర్ బాబు తన తండ్రి వర్ధంతి వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలలో నిర్వహిం చారు. తన తండ్రి సుబ్బ రాయుడు శెట్టి మరణించి మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానికంగా ఉన్న విక్టరీ బోర్డింగ్ పాఠశాలలో అన్నదానంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, గుడ్డల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు దాతలను అభినందించారు.

ఘనంగా నార్త్ పాఠశాల వార్షికోత్సవం


బహుమతులు అందిస్తున్న అతిథులు

ప్రజాశక్తి- పలమనేరు : పలమ నేరు నార్త్ పాఠశాలలో వార్షికోత్సవం బుధవారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరైన మండల విద్యాశాఖ అధికారు లు పి .లీలారానీ, .బాల సుందరం మాట్లాడు తూ విద్య అనేది జ్ఞానం నైపుణ్యాలను, సమాచారాన్ని అందించే ఒక ముఖ్యమైన సాధనం, .ఈ సాధనాన్ని ఉపయోగించు కొని మీ జీవితాలను మెరుగు పరుచుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని, విద్య మన ఆలోచనలు విస్తరింప చేస్తుందన్నారు. విద్యార్థులు దూరవిద్య ద్వారా మంచి భవిష్యత్తును ఏర్పరచుకొని, సమాజ సేవకు దేశ అభివృద్ధి కి తోడ్పడాలని తెలిపారు. తర్వాత విద్యలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు చేతులు మీదుగా బహుమతులు అందించారు.

అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి
- ఎమ్మెల్యే డాక్టర్ థామస్


కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్

ప్రజాశక్తి -కార్వేటినగరం : అన్ని రంగాల్లోనూ మహిళలు ముందుండాలని జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ అన్నారు. ఉచిత కుట్టు శిక్షను స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో బుధవారం ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ఉచితంగా టైలరింగ్ మిషన్‌ను అందించడం ఓ వరమ న్నారు. 60 రోజులపాటు శిక్షణ పొందిన వారికి మిషన్లను ఉచితంగా అందిస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే థామస్‌ను ఎంపీడీవో టి చంద్రమౌళి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కవిత, ఈఓపిఆర్డి నాగరతమ్మ, టైలరింగ్ టీచర్లు రాధా, విమల, 65 మంది మహిళలు టిడిపి నాయకులు జనార్ధన్ రాజు, చెంగ్రాయల్ యాదవ్, రాజేంద్రరెడ్డి నాగేశ్వరరాజు, రాజు రవి యాదవ్, సోమశేఖర్ యాదవ్, ధనంజయరాజు, మహిళలు పాల్గొన్నారు.

చందన ప్రియకు ఉగాది పురస్కారం


ఉగాది పురస్కారం అందుకుంటున్న చందనప్రియ, మహేష్

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి పశువైద్యాధికారిణి చందన ప్రియ బుధవారం విజయ వాడ లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. ఈమెతో పాటు వల్లిగట్ల పశుసంవర్ధక శాఖ సహాయకులు మహేష్ పురస్కారం అందు కున్నారు. ఈ సందర్భంగా చందన ప్రియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉగాది పురస్కారం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అదే క్రమంలో మరింత బాధ్యతలను కూడా గుర్తు చేసిందన్నారు. ఉగాది పురస్కార అవార్డు అందుకున్న చందన ప్రియ, మహేష్‌లకు సోమల మండల పశు సంవర్ధక శాఖ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా షిర్డీ సాయిబాబా మందిర కుంభాభిషేకం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: షిర్డీ సాయిబాబా మందిర కుంభాభిషేకం బుధవారం వైభవంగా ప్రారంభమైందని ఆలయ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని పాలేరు పంచాయతీ జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన షిర్డీ సాయిబాబా మందిరం బుధవారం గణపతి పూజతో ప్రారంభించి మూడు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపన నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్ , సర్పంచులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి దాము, లోకనాథం పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో చికిత్స అందిస్తున్న డాక్టర్లు

వైద్య శిబిరం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ధర్మపురిలో బుధవారం డాక్టర్ విజయ చందర్ 104 సంచార వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు, బాలింతలకు సలహాలు, సూచనలు ఇచ్చారు . రక్తహీనత నివారణకు పోషకాహార ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విద్య బోధించారు. అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి సలహాలు ఇచ్చారు. సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య విద్య బోధిస్తూ వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఓఆర్‌ఎస్ ప్రాముఖ్యత, సీజనల్ వ్యాధుల నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

నేడు ఆర్టీసీ స్థలాల లీజుపై సమావేశం: డిఎం

ప్రజాశక్తి,-పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు ఆర్టీసీ డిపో, బంగారుపాళ్యం, చౌడేపల్లి ఆర్టీసీ బస్టాండుల వద్ద ఉన్న ఖాళీ స్థలాలను లీజుకిచ్చే అంశంపై ఈనెల 3వతేది గురువారం గుత్తేదారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ టీకే స్వామి తెలిపారు. ఉదయం 11 గంటలకు పలమనేరు డిపో కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని విషయాలు చర్చిస్తామని ఆయన తెలిపారు.

నేడు వారపు సంత వేలం
హాజరుకానున్న డిఎల్‌పిఓ

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి పంచాయతీకి చెందిన వారపు సంతకు గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు వేలం వేయనున్నట్లు సుకుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. పంచాయతీలోని చిన్ని రెడ్డిపల్లె క్రాస్ వద్ద నిర్వహిస్తున్న వారపు సంత సంవత్సరం రోజులు కాల పరిమితికి గురువారం వేలం వేనున్నట్లు వివరించారు. రూ.3.70 లక్షల నుండి వేలం ప్రారంభమవుతుందని వేలం పాటలో పాల్గొనేవారు 25శాతం చెల్లించి మధ్యాహ్నం ఒక గంటలోపు రసీదు పొందాలని సూచించారు. 25 శాతం చెల్లించిన వారు మాత్రమే వేలంపాట పాడాలని తెలిపారు. వేలం పాటకు డిఎల్‌పిఓ పార్వతి ముఖ్య అతిథిగా హాజరవుతాయని తెలిపారు.

పీజీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2025 – 26 సంవత్సరానికి సంబంధించి పీజీ కోర్సులలో (ఎంఎ, ఎంకాం, ఎంఎస్‌సి, తదితర) కోర్సులలో ఎపిపిజిసెట్ – 2025 ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా ఫైన్ లేకుండా దరఖాస్తు చేయడానికి గడువు తేదీ ఈ నెల 2వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు వుంటుందని, ఆలస్య ఫీజుతో గడువు తేదీ మే 6వ తేదీ నుండి మేడ 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ద్రావిడ విశ్వ విద్యాలయం పరీక్షల అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు హెచ్‌టిటిపి ఎస్// సెట్స్.ఎపిఎస్‌సిహెచ్ఇ. ఎపి.వోవి. ఇన్) వెబ్ ద్వారా పొందవచ్చని తెలిపారు. 2025 – 26 వ సంవత్సరానికి సంబంధించి బిపిఇడి (2 సంవత్సరాలు) ప్రవేశానికి ఎపిపిఇసెట్–2025 పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా ఫైన్ లేకుండా గడువు తేదీ 01.4.2025 నుండి 07.6.2025 వరకు దరఖాస్తు చేసు కోవచ్చని తెలిపారు. ఆలస్య ఫీజుతో 11.6.2025 నుండి 13.6.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 2025 – 26 వ సంవత్సరానికి సంబం ధించి ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశానికి ఎపిఐసెట్ – 2025 ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్‌లో ఫైన్ లేకుండా దరఖాస్తు చేయడానికి గడువు తేదీ 13.3.2025 నుండి 09.4.2025 వరకు, లేట్ ఫీజుతో 10.4.2025 నుండి 28.4.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు ఈ కోర్సులలో దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ద్రావిడ విశ్వవిద్యాలయ కులసచివులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చేతి బోరుకు మరమ్మతులు



ప్రజాశక్తి -సోమల: సోమల మండలం అన్నమ్మ గారి పల్లి పంచాయతీ జింపిరెడ్డిపల్లి గ్రామంలోని 48 కుటుంబాల వారికి తాగునీటి సమస్య ఉండడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి లలిత బుధవారం బోరు మెకానిక్ కృష్ణయ్యను పిలిపించి చేతి బోరుకు మరమ్మతులు చేశారు. బోరులో పైపులు దించి నీరు వచ్చేలా చేసి ప్రజల దాహార్థి తీర్చేలా చేశారు. ఈ సందర్భంగా ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి బోరు సమస్య ఉందని ఎంపీడీవో పరిష్కరించారని తెలిపారు. చేతి బోర్లు బాగు చేయించి ప్రజలకు తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో పైపులు దించి మరమ్మ తులు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు అప్రమత్తంగా ఉండాలి
డాక్టర్ పవన్ కుమార్



ప్రజాశక్తి-చౌడేపల్లి: ఎండల తీవ్రత దృష్ట్యా అప్ర మత్తంగా ఉండాలని మండలం వైద్యాధి కారి డాక్టర్ పవన్ కుమార్ సూచించారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలో అతి తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎండ తీవ్రతలు అధికంగా ఉన్నందున చిన్న పిల్లలు, వృద్ధులు, ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉండటంవల్ల నీరు, కొబ్బరినీరు, పళ్ల రసాలు, ఓఆర్‌ఎస్ వంటి ద్రవ పదార్థాలను అధికంగా తీసు కోవాలన్నారు . వీలైనంతవరకు ఉదయం 11 గంటలు లోపు సాయంత్రం నాలుగు గంటల పైన బయట తిరగాలని ఆయన ప్రజలకు సూచించారు.

ఆదాయంలో పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అగ్రస్థానం

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లాలోనే 2024–25 ఆర్థిక సంవత్సరంలో మార్కెటింగ్ శాఖ ఆదాయంలో 109 శాతంతో ప్రథమ స్థానంలో పలమనేరు, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిలిచిందని బుధవారం సాయంత్రం పలమనేరు మార్కెట్ కమిటీ సెక్రటరీ వి. సంజీవ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ :10.49 కోట్లు ఆదాయ లక్ష్యంగా మార్కెటింగ్ శాఖ రూ 8.59 కోట్ల ఆదాయాన్ని సమకూర్చి 82 శాతం ఆదాయ లక్ష్యాన్ని సాధించినట్లు మార్కెటింగ్ శాఖ ఏడీ పరమేశ్వరన్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. పంట ఉత్పత్తుల నుంచి ఒక శాతం సెస్‌తో పాటు గోదాములు, వాణిజ్య సముదాయాల నుంచి అద్దె రూపంలో కమిటీలకు ఆదాయం సమకూరుతుంది. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ 109 శాతం ఆదాయాన్ని సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింద న్నారు. ఇందులో పుంగనూరు 102 శాతం, కుప్పం 101 శాతం ఆదాయాన్ని సమకూర్చగా మిగిలిన కమిటీలు ఆదాయ లక్ష్యాలను సాధించలేకపోయా యన్నారు. మొదటి స్థానంలో నిలిచిన పలమనేరు మార్కెట్ కమిటీ సెక్రటరీ వి సంజీవ్ కుమార్ తోపాటు ఏఎంసీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కృషితో ఇంతటి విజయాన్ని సాధించామని తెలిపారు.

రీ సర్వే పరిశీలన


రీ సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దారు హనుమంతు


ప్రజాశక్తి - చౌడేపల్లి: మండలంలోని లదిగంలో నిర్వహిస్తున్న వ్యవసాయ భూములరీ సర్వేను మండల తహశీల్దారు హనుమంతు బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ భూముల రికార్డులను సరి చూసు కోవాలన్నారు. వ్యత్యాసాలు ఉంటే తగిన భూమి రికార్డులు కార్యాలయానికి తీసుకొచ్చి సరి చేసుకో వాలన్నారు. రీ సర్వేలో ఎప్ప టి కప్పుడు కూసాలు నాటుకొని తమ చెక్ బందీలను సరిచేసుకో వాల న్నారు. అనంతరం రికార్డులు పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కొనసాగర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సు ఫీజు చెల్లించాలని ఫోన్ వస్తే నమ్మొద్దు
కమిషనర్ శ్రీనివాసరావు



ప్రజాశక్తి-కుప్పం టౌన్ : 'ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలి..' అని ఫోన్ కాల్ వస్తే నమ్మవద్దని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. పట్టణ పరిధిలోని వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలంటే పురపాలక సంఘ కార్యాలయం లోని కౌంటర్ ద్వారా మాత్రమే చెల్లించాలని స్పష్టం చేశారు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పన్నులు చెల్లించాలని కోరితే అది సైబర్ నేరగాళ్ల పన్నాగమని గుర్తించాలని సూచిం చారు. పట్టణ పరిధిలోని వ్యాపారస్తులు విధిగా తమ ట్రేడ్ లైసెన్సులను పునరు ద్ధరించుకోవాలంటే పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను మాత్రమే వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

తేజశ్రీకి సర్టిఫికెట్ ప్రదానం



సర్టిఫికెట్ అందుకున్న తేజశ్రీ

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : అంతర్ జిల్లా ల యోగా ఛాంపియన్ షిప్‌లో కుప్పం పట్టణం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తేజశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లాల యోగ చాంపియన్‌షిప్‌లో తేజశ్రీ పాల్గొన్నట్టు తెలిపారు. కే ఎల్ కృష్ణంరాజు కుమార్తె తేజశ్రీ 14 నుంచి 17 సంవత్స రాల వయస్సు బాలికలకు నిర్వహిం చిన పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతను పాఠశాల ప్రధానో పాధ్యా యులు వెంకటేశ్వర బాబు, పి.ఇ.టి, ఉపాధ్యాయులు పుష్ప, సునీత, తదితరులతో పాటు విద్యార్థులు అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, చిత్తూరు సబ్‌డివిజన్ డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో రోడ్డు నిబంధనలు పాటించకపోయినా, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిత్యాబాబు తెలిపారు. రోడ్లపై ప్రయాణం చేయేటప్పుడు నిబంధనలను పాటించకపోతే అది ప్రమాదకరమే కాకుండా, చట్టపరంగా కూడా తీవ్రపరిణామాలకు దారితీస్తుందన్నారు. ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ (18 ఏళ్లు నిండని వారితో వాహనం నడిపించడం) సులభంగా కనిపించే చిన్న తప్పిదాలుగా అనిపించినా ఇవి ప్రాణాపాయం కలిగించే ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. మైనరు వద్ద డ్రైవింగ్ చేయించడం వల్ల తల్లిదండ్రులు లేదా కస్టడీలో ఉన్న వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు అవుతుందన్నారు.


శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుశాఖ కలిసి శక్తి యాప్ రూపకల్పన చేశారని మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ విజయ్ కుమార్ అన్నారు. గంగాధరనెల్లూరు హైస్కూల్లో బుధవారం శక్తి యాప్ గురించి విద్యార్థినులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బాలికలకు మహిళలకు రక్షణ కల్పించేందుకు శక్తియాప్ కొత్తగా రాష్ట్రంలో తీసు కొచ్చారని తెలిపారు. శక్తియాప్ ఒక ఆయుధమని దీనిపై ప్రతి హైస్కూల్లో , కాలేజీల్లో, గ్రామాల్లో విద్యార్థినులకు, మహిళలకు అవగాహన ద్వారా వారిని చైతన్యవంతుల్ని చేస్తున్నామని తెలిపారు. ప్రమాదంలో ఉన్న మహిళలకు ఈ యాప్ ద్వారా నిమిషాల వ్యవధిలో పోలీసుల నుండి రక్షణ పొందవచ్చనని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ నాగసౌజన్య, హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు దినకర్, టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సుల్తానాకు పలువురి శుభాకాంక్షలు


సుల్తానాను పలువురు సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మాజీ ఎంఈఓ సాయిలు , ఎంఈఓ సుబ్ర హ్మణ్యం, సిఆర్పి లు కలసి గౌహర్ సుల్తానా దంపతులకు బుధవారం కండువా కప్పి బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎంఈఓ సాయిలు మాట్లాడుతూ సుల్తానా మండలంలో విద్యార్థుల పట్ల మంచి ఆప్యాయతతో పలుకరించేవారని విద్యార్థినులకు తెలిపారు. జెడ్పీ బాలికల హైస్కూల్ బైరెడ్డిపల్లి లో ఆమె ఉపాధ్యాయునిగా ముందుకు సాగేవారని ఆమె కొనియాడారు. అనంతరం జోహార్ సుల్తానా నిర్వహించిన విందు భోజనం అక్కడికి చేరుకున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ తిన్నారు.


కుప్పం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎన్ నిజాం కుప్పం టౌన్
కాంగ్రెస్ పార్టీ శాంతిపురం మండల అధ్యక్షుడుగా సి నంజప్ప గారు అప్పుల దొడ్డి
రామకుప్పం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వి సుబ్రహ్మణ్యం బొగలనాతం
కుప్పం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పి
గుడుపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎం కృష్ణప్ప గౌడు. నియామకం

కాంగ్రెస్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : కాంగ్రెస్ కుప్పం నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నట్టు డిసిసి అధ్యక్షులు భాస్కర్ తెలిపారు. ఇందులో భాగంగా కుప్పం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నిజామ్‌ను, కుప్పం గ్రామీణ పార్టీ అధ్యక్షులుగా పి మునస్వామిని, గుడుపల్లి మండల అధ్యక్షులుగా కృష్ణప్ప గౌడ్, శాంతిపురం మండల అధ్యక్షులుగా నంజప్ప ను, రామకుప్పం మండల అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం ను నియమిస్తున్నట్టు డిసిసి అధ్యక్షులు ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్థానికంగా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఎప్పటికీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, దేశంలో ప్రజా రంజక పాలన అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని అధిగమించి, ప్రజాభిమానంతో పార్టీ తిరిగి నిలబడుతుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. ఆ నమ్మకంతోనే పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినా ఎల్లవేళలా ప్రజా సమస్యలపై పోరాడడానికి ముందుంటుందని తెలిపారు.


ఎన్నిక కానున్న ఆలయ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఎన్నిక కానున్న కమిటీ సభ్యులకు ఘన సన్మానం

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం పట్టణంలో వెలిసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవాలయ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నిక కానున్న వారికి స్థానిక టిడిపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎన్నిక కానున్న నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ టిడిపిని నమ్ముకుని శ్రమించినా తమను గుర్తించి, తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులుగా నియమించ బోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆలయ కీర్తి ప్రతిష్టలు పెంచేలా తమ విధిని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION): CHITTOOR.
E.P. No. 70 of 2022
O.S.NO. 834 OF 1994

Between:
D. Indira, W/o S. Dorai Raja, residing at D.No. 3-9, Manchinillagunta Village, Naragillu Post & Panchyath, Gudipala Mandal, Chittoor District. **... Decree Holder**
And:
C. Subramanyam (died) & others **.....Judgement Debtors**

To **NOTICE TO J.Dr No.2 to 4**
J.Dr No.2) C. Noothan Prasad, S/o late C.Subramanyam
J.Dr No.3) C. Dilip Kumar, S/o late C.Subramanyam
J.Dr No.4) Smt. Jhansi, W/o late Chinnabba Naidu,
No.1 to 3 are residing at V.N. Puram, Narasingarayanipet Post, Chittoor Mandal & District.
Sir, Please take summons that the above petition filed by petitioners against you and others and the same is stands posted to **07.04.2025** for your appearance. If you do not appear on **07.04.2025 at 10.30 AM**. before this Hon'ble court either in person or through an Advocate the matter will be decided exparte.

Chittoor, 02.04.2025 — Sd/-**M. CHANDRASEKHAR** Advocate for D.Hr